తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
13 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 40
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ కు ఊరట

- ఢిల్లీ లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ, సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ కు ఊరట లభించింది. ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఢిల్లీ లిక్కర్ ఈడీ మనీలాండరింగ్ కేసులో ఆయనకు ధర్మాసనం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, బెయిల్ కేసులో అరెస్టయినందున ఆయన తిహార్ జైల్లోనే ఉండనున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో తన అరెస్ట్ అక్రమం అని కేజ్రీవాల్ వేసిన పిటిషన్ ను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసినట్టు జస్టిస్ సంజీవ్

-మిగతా 2 లో



## బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

-బ్రాహ్మణ పరిషత్‌ను నిర్వీర్యం చేసే కుట్ర
-మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్,
బ్రాహ్మణ సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజీమంత్రి హరీశ్ రావు విమర్శించారు. సంక్షేమ పరిషత్ ద్వారా అమలుచేసే పథకాలు నిలిచి పోయాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ బ్రాహ్మణసంక్షేమ పరిషత్ అగమ్యగోచరంగా కావడం బాధాకరమని చెప్పారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. విద్య, స్వయం ఉపాధి, వేద విద్యకు ప్రోత్సాహం కోసం అమలు చేసిన పథకాలు ఆగిపోవడం విచారకరమని అందులో పేర్కొన్నారు.

-మిగతా 2 లో

## బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన



- నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన చర్యలు
- 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు
- జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ప్లెక్సీలు తొలగించాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

తరంగాలు-హైదరాబాద్,
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగాన్ని విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ హైడ్రా విధి విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... హోర్డింగ్స్, ప్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలని సూచించారు. జోన్ల విభజనలో తగిన జాగ్రత్తలు

-మిగతా 2 లో



## జూన్ 25ను రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటన

-ఎమర్జెన్సీపై కేంద్రపై కీలక నిర్ణయం
-ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్ షా ప్రకటన

న్యూఢిల్లీ,
కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు.

-మిగతా 2 లో



## 16న కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం భేటీ

- ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యం... ధరణిపైనా చర్చ
- లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్
- విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం
- వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు

2



## రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

- ప్రజాధనం సద్వినియోగం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ
- ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి పథకం అమలు
- రైతులను రెచ్చగొట్టే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి
- అర్హులైన రైతులకే పథకాలు అందాలన్నదే మా లక్ష్యం
- వనపర్తి అభిప్రాయ సేకరణలో మంత్రుల స్పష్టీకరణ

తరంగాలు-వనపర్తి
రైతులకు తాము ఇచ్చిన హమీలు అన్ని నెరవేర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని రెవెన్యూ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాధనం సద్వినియోగం చేయాలనే రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. రైతుభరోసాను అసలుసిసలు రైతులకే అమలు చేస్తామని అన్నారు. శుక్రవారం వనపర్తిలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కోసం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కూడిన

-మిగతా 2 లో


## గాంధీ భవన్‌కు తెలంగాణ భవన్‌కు తేడా లేదు



- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- భాజాపా కార్యవర్గ సమావేశంలో కిషన్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,
అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధించిన కార్యకర్తలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలను నెరవేర్చేది భాజపా ఒక్కటేనని చెప్పారు. గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదని కాంగ్రెస్, భారాసలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. శంషాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాజపా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరుకాగా.. రాష్ట్రానికి చెందిన మరో కేంద్రమంత్రి

-మిగతా 2 లో



## చెత్తతో సంపదను సృష్టిద్దాం

- ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తేనే మనుగడ
- పంచాయితీల్లో చెత్తతో అనేక ఉపయోగాలి
- నీటి కాలుష్యాన్ని అరికట్టాలన్నదే సంకల్పం
- పిఠాపురం నుంచే ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తాం
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

2

తరంగాలు Tharangalu Daily News Paper

# సుప్రీంకోర్టులో కేజీవ్రాల్ కు ఊరట

(మొదటి తరువాయి)

కన్నా ధర్మాసనం తెలిపింది. గత నెల 27వ తేదీన ఢిల్లీ లిక్కర్ కేసులో కేజీవ్రాల్‌ను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తిహార్ జైల్లో కేజీవ్రాల్ ఉన్నారు. ఢిల్లీ మద్యం విధానం మనీలాండరింగ్ కేసులో ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కేజీవ్రాల్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేజీవ్రాల్ పిటిషన్ పై విచారణ జరిపింది. కేజీవ్రాల్, ఈడీ వాదనల అనంతరం మే 17న తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఆ తరవాత జూన్ 20న కేజీవ్రాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేయగా... మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది.

# జూన్ 25ను రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటన

(మొదటి తరువాయి)

ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తుచేసుకుందాం' అని అమిత్ షా రాసుకొచ్చారు. ఈ ప్రకటనపై ప్రధాని మోదీ స్పందించారు. నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్య దివస్ మనకు గుర్తుచేస్తుంది. దేశ చరిత్రలో కాంగ్రెస్ రాసిన చీకటి దశ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునే రోజు అది అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రపతి దేశవ్యాప్త ఎమర్జెన్సీ ని విధిస్తున్నట్లు 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాశవాణి ద్వారా ప్రకటించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై షరతులతో కూడిన స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు వెలువరించిన కాసేపటికే ఇందిర ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు దూరంగా ఆమె ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆమె ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. అది సంచలనాత్మకం కావడంతోపాటు రాజకీయంగా ఇప్పటికీ తీవ్ర విమర్శలకు తావిస్తున్న విషయం తెలిసిందే. ఆమెను తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పిలుపునిచ్చారు. విపక్ష నేతలైన జేపీ, అద్వాణీ, వాజ్‌పేయీ, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికాస్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగిస్తూ.. ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిర ప్రకటించారు. ఆ ఏడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహించి, 21న అత్యయిక పరిస్థితిని ఎత్తివేశారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

(మొదటి తరువాయి)

సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ 'కొందరు నాయకులు, ప్రతిపక్షాలు రైతుభరోసాపై రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నాయి. దీన్ని తిప్పి కొట్టాలి. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే బేషజాలు లేకుండా వాటిని స్వీకరిస్తాం. రైతుభరోసా స్కీమ్‌పై ఎలాంటి అపోహలు వద్దని, ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి స్కీమ్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకునేందుకే ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అందరి అభిప్రాయాలు తెలుసుకునేందుకే రైతు భరోసా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం దృష్ట్యా రైతు భరోసా కార్యక్రమాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలని లక్ష్యంతో అందరి అభిప్రాయం, సలహాలు, సూచనలు తీసుకొని అన్ని జిల్లాలను క్రోడీకరించి చట్టసభలలో ప్రస్తావనకు తీసుకువచ్చి ఈ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ది చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మేధావుల అభిప్రాయం మేరకే రైతుభరోసా అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సాగుకు పనికిరాని భూములకు రూ. 25 వేల కోట్ల రైతుబంధు ఇచ్చి నిధులు దుర్వినియోగం చేశారన్నారు. సీఎం మనసులో రైతుల పంటలకు బీమా ఇచ్చే ఆలోచన ఉందన్నారు. మద్దతుధర అందించి రైతులకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా అమలు చేయడంలో ప్రతి ఒక్కరి అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తామని, అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సముచిత ప్రణాళిక ద్వారా రైతు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజా క్షేత్రంలో సూచనలు, సలహాలు తీసుకొని ప్రజల సమ్మతితో అమలు చేయడం జరుగుతుందని, ప్రజాధనాన్ని ప్రజలకు ప్రతినిధులుగా న్యాయబద్ధంగా అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపార

# బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన

(మొదటి తరువాయి)

తీసుకోవాలని, నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలని, అందుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. . ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగించాలి. అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు,అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

# బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో అసలు బ్రాహ్మణ పరిషత్ ఉన్నట్టా? లేనట్టా అనే ఆందోళన బ్రాహ్మణ సామాజికవర్గంలో నెలకొన్నదని తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కోసం కేసీఆర్ ఏటా రూ.100 కోట్లు కేటాయించారని చెప్పారు. 'వివేకానంద' పేరుతో విదేశీ విద్యా పథకం, 'శ్రీ రామానుజ' పేరుతో ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం, 'వేదహిత' పేరుతో వేద పాఠశాలలకు వేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రతి నెల వేద శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం, బ్రాహ్మణ యువతకు పోటీ పరీక్షల శిక్షణ వంటి పథకాలను అమలు చేసి ఎంతోమంది పేద బ్రాహ్మణ కుటుంబాల్లో వెలుగులు నింపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, విదేశీ విద్యా పథకం కింద 780 మంది పేద బ్రాహ్మణ విద్యార్థుల కోసం రూ.20 లక్షల చొప్పున ఖర్చు చేసింది. 436 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ అందించింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా 5,074 మందిని గుర్తించి, రూ.150 కోట్ల ఆర్థిక భరోసా కల్పించింది. ఇవే కాకుండా, బ్రాహ్మణుల గౌరవాన్ని మరింత పెంచేలా దేశంలోనే తొలిసారిగా, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో రూ.12 కోట్లతో పది ఎకరాల విస్తీర్ణంలో విప్రహిత బ్రాహ్మణ సదన్ నిర్మించి, బ్రాహ్మణ సంక్షేమం విషయంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో సంక్షేమ పరిషత్ ద్వారా అమలు చేసే పథకాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా మీరు స్పందించి, ఎంతో మంది పేద బ్రాహ్మణులకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరుతున్నాను.

# 16న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం భేటీ

**-ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యం... ధరణిపైనా చర్చ**
**-లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్**
**-విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం**
**-వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు**



హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 16న సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండా ఖరారయ్యింది. 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తొమ్మిది అంశాలే ఎజెండాగా నిర్వహించబోయే ఈ సమావేశంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం ఆరా తీయనున్నారు. ఇందులో ప్రజాపాలన దరఖాస్తుల గ్రౌండింగ్, అమలు ప్రస్తుత పరిస్తితిపై చర్చించనున్నారు. దీంతో పాటు ధరణిపై ప్రభుత్వం సబ్ కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఈ సందర్బంగా వస్తున్న అభ్యంతరాలు.. వాటికి పరిష్కార మార్గాలపైనా సమావేశం చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల సమస్యలపైనా డిస్కస్ చేయనున్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనందున పాఠశాలలు, గురుకులాల్లోని అంశాలపై చర్చ జరగనుంది. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు

# గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదు

(మొదటి తరువాయి)

బండి సంజయ్, భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపాకు ఓట్లు, సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలకు సెల్యూట్. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. ఆయన సొంత జిల్లాలోనూ భాజపాదే ఆధిపత్యం. పార్టీ ఓటు బ్యాంకు 14 నుంచి 35 శాతానికి పెరగడం సాధారణ విషయం కాదు. పదేళ్లు పాలించిన భారాస ఒక్క ఎంపీ సీటు గెలవలేక ప్రజాగ్రహానికి గురైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయింది. ఆ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. వంద రోజులు దేవుడెరుగు.. ఎనిమిది నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ఫిరాయింపుల విషయంలో కేసీఆర్ తరహాలోనే కాంగ్రెస్ వెళ్తోందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని, ఇప్పటివరకు ఎందుకు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై విద్యార్థులు, మహిళలు పోరాటాలు చేయలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని, రాజకీయ ఫిరాయింపులే అజెండాగా కాంగ్రెస్ పాలిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణను దోపిడీ చేసి ఢిల్లీ పెద్దలకు సూట్‌కేసులు పంపుతున్నారని ఆరోపణలు చేశారు. బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుందని, బిఆర్ఎస్-బిజెపి ఎప్పటికి ఒక్కటి కాదు అని, కాంగ్రెస్-బిఆర్ఎస్ ఒక్కటి అని తెలియజేశారు. బీజేపీ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలే లక్ష్యంగా కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. పార్టీలో చేరికలపై బీజేపీ కార్యవర్గం ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుంటామని బండి సంజయ్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# చెత్తతో సంపదను సృష్టిద్దాం

**-ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తేనే మనుగడ**
**-పంచాయితీల్లో చెత్తతో అనేక ఉపయోగాలి**
**-నీటి కాలుష్యాన్ని అరికట్టాలన్నదే సంకల్పం**
**-పిఠాపురం నుంచే ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తాం**
**-అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

అమరావతి,

చెత్త నుంచి కూడా సంపద సృష్టించి ఆదాయం పెంచుకునేలా మార్గాలు అన్వేషించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సూచించారు. ఇదే లక్ష్యంతో సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. తాడేపల్లిలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఆ శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలిసారి కార్యాలయానికి వచ్చిన ఆయనకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పవన్ సందర్శించారు. అనంతరం ఎస్ఎల్ఆర్ఎం వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు.. భీమవరం, పిఠాపురం, గొల్లప్రోలు లో ఈ ప్రాజెక్ట్ అమలు చేస్తున్నట్లు వివరించారు. డ్రైనేజ్ టు డైమండ్ అనే కాన్సెప్ట్‌తో ఈ ప్రాజెక్టును రూపొందించారని ఎల్ఎల్ఆర్ఎం రిసోర్స్ ప్రతినిధి శ్రీనివాసన్ పేర్కొన్నారు. 12 గంటల్లో చెత్తను కలెక్ట్ చేయగలిగితే అది సంపదే అవతుందని.. పనికి రాని చెత్త వేరే అవసరాలకు సంపదగా మారుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో తొలిసారిగా ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్ట్ చేపడతున్నామని.. శ్రీనివాసన్ గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టుపై పని చేస్తున్నారని చెప్పారు. ప్రజలు సైతం ఈ ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దీనిపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ ట్రైనర్స్‌ను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. 'పంట కాల్వ కనిపిస్తే కొందరు డంపింగా యార్డుగా మార్చేస్తున్నారు. పంచభూతాల్లో నీరు ఉంది. నీటిని మనం పూజలకు ఉపయోగిస్తాం. అలాంటి జలాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాలి.

# గుంతల మయమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

## -సిపిఎం పోరుబాటలో డిమాండ్




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామ పరిధిలో ఉన్న మేఘా గ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల గ్రామం వరకు అధ్వానంగా మారిన రెండు కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డును పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుంకిశాల గ్రామంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్యలుమాట్లాడుతూ సుంకిశాల గ్రామ పరిధిలో ఉన్న మేఘా గ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల గ్రామం వరకు గల బీటీ రోడ్డు రెండు కిలోమీటర్లలోపు పూర్తిగా ధ్వంసం అయ్యిందన్నారు.ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలల్లో రోడ్డుపై ప్రయాణం చేసే సుంకిశాల,పులిగిల్ల,గోళిగూడం,గ్రామాలకు,చెందిన ప్రయాణికులు ప్రజలు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారని వెంటనే బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు,గత రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డికి ఎన్నిసార్లు ప్రజల నుంచి విజ్ఞప్తులు చేసిన సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకార్యక్రమాలు నిర్వహించిన పట్టించుకోలేదని దీంతో రోడ్డు ఈ అధ్వానమైన పరిస్థితి వచ్చిందన్నారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడినప్రభుత్వంలోనైనా స్థానికంగా భువనగిరి ఎమ్మెల్యేగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించాలని ఈ రోడ్డు వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.అదేవిధంగా సుంకిశాల గ్రామం నుండి వెల్వర్తికి వెళ్లే బీటీ రోడ్డు గుంతల మయమయిందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోరుబాట కార్యక్రమం లో భాగంగా ఈనెల 25 నుండి 30 లోపు మండల వ్యాప్తంగా ఏర్పడిన సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మంగ బాలయ్య,మాజీ ఉపసర్పంచ్ చెరుకు జంగయ్య,సిపిఎం సీనియర్ నాయకులు గుర్రం సత్తిరెడ్డి,పబ్బతి గాని సత్తయ్య పోలేపల్లి పెద్దస్వామి,మొగిలిపాక బొందయ్య,పోలేపల్లి రాములు, నారకట్పల్లి ఎల్లయ్య,ఈర్లపల్లి మల్లేశం,ఎడవెల్లి రాములు,ఈర్లపల్లినరసింహ,పోలేపల్లి ముత్యాలు, మొగిలిపాక సత్తయ్య దేశపాకశేఖర్, వరకాంతం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్లను కలిసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డా.సత్య శారద దేవి, తో పాటు హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య లను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## రెండవ రోజు కొనసాగుతున్న నేను నా మిర్యాలగూడ,స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ గారు నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పట్టణ పారిశుధ్య స్వచ్ఛంద కార్యక్రమం విజయవంతం గా రెండవరోజు రోజు పట్టణంలోని పలు వార్డులలో పాల్గొని పరిశీలించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ డ్రైనేజ్ లను శుభ్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# కామ్రేడ్ నోముల రాంరెడ్డి ఆశయాలను సాధిద్దాం

## -సిపిఎం పార్టీ మండల శాఖ



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన ఆశయాలని సాధించినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామిరెడ్డి 18 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగిన సిపిఎం డివిజన్ నాయకులు కందాల రంగారెడ్డి సారథ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వబంచరాయి,పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధ కులాల వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు, కల్లుగీత కార్మికుల హక్కులకోసం,దున్నేవాడికే భూమి అనే నినాదంతో పోరాటాలు నిర్వహించారని అన్నారు సంగెం గ్రామంతో పాటు పరిసర గ్రామాలుగా ఉన్న గోకారం ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో సిపిఎం పార్టీ విస్తరణ కోసం నిరంతరం కృషి చేశారని పేదల సమస్యలపరిష్కారానికి ఎర్రజెండానాయకత్వమంలో సమస్యలు పరిష్కారంఅవుతాయని నమ్మకంతో ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు.భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటంనిర్వహించారని వారి యొక్క స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలుఅనుసరిస్తున్న విధానాలపై పోరాటాలునిర్వహించాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి సహచరులు సింగిల్ విండో చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మాజీ సర్పంచ్ లు కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ,మాజీ ఎంపీటీసీ పబ్బతిమల్లేశం,సిపిఎం శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులుభీమనబోయిన జంగయ్య సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి,నోముల జంగారెడ్డి,అంగిడి దేవేందర్ రెడ్డి,సురకంటి లక్ష్మారెడ్డి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి,బండి శంకరయ్య,వరికుప్పల మల్లేశం,కీసరి రంగారెడ్డి,మెట్టు రవీందర్ రెడ్డి,చేగురి నర్సింహ,మాడుగుల వెంకటేశం,జక్కుల వెంకటేశం,రామిరెడ్డి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలి





## - పల్లెబోయిన అశోక్, చొప్పరి సోమయ్య

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు కుంటల ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరోటి సదానందం, నాయకులు కోటి,చెవ్వ కాశీనాథం, అల్లాడి నరసయ్య, గుండా రాకేష్, భూష సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### -ఎంపీడీవో కర్ణాకర్



**తరంగాలు/అడవి దేవులపల్లి:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో కర్ణాకర్ పిలుపునిచ్చారు.శుక్రవారం అడవి దేవులపల్లి మండలంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో పిట్టింగ్ పనుల పరిశీలించడంతో పాటు అడవి దేవులపల్లి, ఉల్సాయపాలెం, కమ్యూనిటీ,ముది మాణిక్యం గ్రామాలలో అవన్యు ప్లాంటేషన్ మరియు హోమ్ స్టెడ్ ప్లాంట్స్ ఇంటింటికీ ఆరు చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు.భావితరాలకు మనమిచ్చే ఆస్తి పచ్చనైన పర్యావరణమే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ , ఏపీఓ , పి ఎస్ లు, ఈజీఎస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో వనమహోత్సవం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమే వనమహోత్సవంకార్యక్రమం తేది: శుక్రవారం నాడు ఉదయం 09.30 గంటలకు మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో గౌరవ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ కాలనీలోని ఫేస్ హైవే నందు సుమారుగా 300 మొక్కలు నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ను ఉద్దేశించి శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రతి వార్డులో ప్రతి ఇంటి యందు రెండు ముక్కలు చొప్పున నాటి పర్యావరణం ను పరిరక్షించవలెను అని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు మరియు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొనడం జరిగినది.

# పారిశద్ధ్యం పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ మరియు డ్రై డే సందర్భంగా పారిశ్యద్ధం , పరిశుభ్రత మీద స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా కొరటికల్ గ్రామంలో తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గ్రామాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక అధికారులను నియమించి గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని అన్నారు . గ్రామ పంచాయతీ కార్మికుల సహకారంతో ప్రతి రోజు వాడ వాడలను శుభ్రం చేస్తూ చెత్త చెదారం లేకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని అన్నారు . మోరీలల్లో ప్లాస్టిక్ కవర్లు వెయ్యొద్దు అని ప్రజలను కోరారు . సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు అనిపించిన వెంటనే స్థానిక ఏ ఎన్ ఎం , ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు . గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు . ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కట్టెకోలా సత్తయ్య గౌడ్ , పంచాయతీ కార్యదర్శి నరేందర్ , కందడి అనంత రెడ్డి , జోగు దేవయ్య , ఆశా కార్యకర్తలు హేమలత , నవ్య , శశిరేఖ , అంగన్వాడి టీచర్ అక్తర్ బేగం , కిష్టయ్య , ఇస్తారి , నరేందర్ , గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు టై ,బెల్ట్, ఐడెంటిటీ కార్డు, అందజేసిన డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ

**-బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని కస్తూరి హస్పటల్ అధినేత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ శుక్రవారం పాఠశాల విద్యార్థులకు టై , బెల్టు, షూస్ ఐడెంటి కార్డులు అందజేశారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామం కావడంతో విద్యార్థులకు తన వంతు సహకారంగా డ్రెస్ మెటీరియల్స్, ఇతర సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, తాజా మాజీ సర్పంచ్ తంగిలపల్లి కల్పనా శ్రీనివాసచారి, తాజా మాజీ ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

**- ముఖ్యమంత్రికి జూలకంటి వినతి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రైతు సంఘం జాతీయ కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలపై మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వాటిని అమలు చేయాలని కోరారు భూమాత పథకంలో లోపాలను గుర్తించి వాటిని సవరించి అందరికి పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు సమగ్ర భూ సర్వే నిర్వహించి గ్రామసభల ద్వారా లోపాలను సవరించాలన్నారు. రెవెన్యూ రికార్డులో కౌలు రైతుల పేర్లు, వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేయుటకు రెవెన్యూ రిజిస్టర్లో కాలం ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేసి 2011 కౌలు చట్టాన్ని అమలు చేయాలన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం 2020లో కేంద్ర పీఎం ఫసల్ బీమా పథకం నుంచి వైదొలిగిందని అప్పటినుండి ప్రకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారం అందడం లేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా



పథకాన్ని రూపొందించి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి నష్టపోయిన పంటలకు పరిహారం అందే విధంగా చూడాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో సాగునీటి పథకాలు పూర్తి చేయాలన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మహబూబ్నగర్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టులను రానున్న ఏడాదిలో పూర్తి చేయడానికి బడ్జెట్ కేటాయింపులు చేయాలని, కాళేశ్వరం సహా భారీ ప్రాజెక్టులలో జరిగిన అవినీతిని హైకోర్టు జడ్జి ద్వారా విచారణ జరిపించి నేరస్తులను శిక్షించాలన్నారు. సబ్సిడీపై మైక్రో ఇరిగేషన్ పథకాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచి వీటిని ఉధృతంగా రాష్ట్రంలో అమలు చేయాలని, ఐడీసీ నిర్వహణలోని లిఫ్ట్ పథకాలను రిపేర్లు చేయాలన్నారు. రాష్ట్రంలో కల్తీ విత్తనాలు లేకుండా రాష్ట్ర విత్తన చట్టాన్ని రూపొందించి కల్తీ విత్తన సంస్థలను కంపెనీలను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలని, ఆ ప్రణాళికలో ప్రాంతాల భూస్వారాన్ని బట్టి రాష్ట్ర అవసరాలను బట్టి పంటల విభాగాన్ని రూపొందించాలన్నారు. రైతుబంధు పథకం ప్రకారం రైతు ఖాతాలో జమ చేయాలని వానాకాలం పంటలకు సంబంధించి ఎకరాకు 7500 చొప్పున వాస్తవ సాగుదారులందరికీ వారి ఖాతాలో జమ చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయాక కమిషన్ ఏర్పాటు చేసి అన్ని పంటలకు మద్దతులతో పాటు బోనస్ ఇవ్వాలని కోరారు. లీటర్ పాలకు ఐదు రూపాయల బోనస్ అమలుకు నిధులు విడుదల చేయాలని, రెండు లక్షల లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అర్హులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులను ఆపాలని కోరారు. మూసివేసిన చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూసేకరణ పరిహారం వెంటనే ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఆ సంఘం సహాయ కారదర్శి మూడు శోభన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే పుల్లయ్య తదితరులు ఉన్నారు.

# ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు


**-మండల నోడల్ అధికారి రాపాక సదానందం**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మండల్ నోడల్ అధికారి,వర్ధన్నపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రాపాక సదానందం అన్నారు. మండలంలోని దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాలలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం దమ్మన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ రమేష్



అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సదానందం పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునీలను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నూతనంగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధన తోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యావతి, శ్రీనివాసచార్యులు, అరణజ్యోతి, సుదయ్, శ్రీనివాస్, తిరుమల, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు ప్రతినిధి /జనగామ:**
హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్గా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రీతం కి స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ ఇంఛార్జి రడపాక రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్ ,రడపాక దానియేల్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాదారి యదాగిరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుడేటీ కృపాకర్, వెంకటపుర్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షత ఇలందుల అశోక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీర్లకోట్టం మరమ్మత్తులకు హామీ

**-మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యెల్లంలా సంజీవరెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కేంద్రంలో పీర్ల కొట్టం పరిశీలనచేసిన కాంగ్రెస్ పార్టీ మండల అడుక్షులు యేల్లంల సంజీవ రెడ్డి. మండల కేంద్రములో ఉన్న పీర్ల కొట్టంకి మరమ్మతుల పనుల కోసం హామీ ఇచ్చారు. అట్టి పనులను శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్,ఎన్ఎస్యూఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ మంజూరు ఖాన్,ఎన్ఎస్యూఐ టౌన్ అధ్యక్షులు ఇప్ప మహేష్, చింటూ,గడ్డం మహేష్ అట్టి నిర్వాహకులు పర్శిలించారు. భువనగిరి వాసి ఇట్టి నిర్మాణానికి కావలసిన మేజర్ మెంట్ ను తీసుకున్నాడు.ఈ సందర్భంగా పీర్లకోట్టం పనులు పూర్తి చేయిస్తానని సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.

## ఆర్థిక సహాయం అందజేత

**-అందజేసిన ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామానికి చెందిన చేకూరి శ్రీనివాస్ అకస్మాత్తుగా మృతి చెందగా వారి యొక్క కుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు వారంవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో శుక్రవారం రోజు మండలాభివృద్ధి అధికారి ఎండీ నిరంజన్ వలీ ఆధ్వర్యంలో వారంవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా కాలనీలలో కలియ తిరుగుతూ దోమల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలం కారణంగా దోమలు అధికంగా పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించాలని మరియు ఇంటి ముందు పనికిరాని వస్తువులను తీసివేయడం, నీటి గుంతలలో ఉండే నీటిని తొలగించడం చేయాలని లేనియెడల దోమలు నిలిచిఉన్న నీటిలో గుడ్లు పెట్టడం ద్వారా వాటి నుండి దోమలు ఏర్పడి డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉందని అన్నారు.వారు మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని,కాబట్టి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఎస్సీ కాలనీ, బిసి కాలనీ, రెడ్డి కాలనీ వాసులకు డ్రైడే ఫ్రైడే పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్, పంచాయతీ కార్యదర్శి ఉక్కుర్తి రమేష్, టీఏ దంతూరీ శ్రీశైలం, ఏఎన్ఎం పరకాల మమత, వీఓఏ అధ్యక్షురాలు దాచ శ్రీలత, ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి,ఆశకార్యకర్త రాచమల్ల రజిత, అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, బట్టు బిక్షపతి, కోల మల్లయ్య,మీషన్ భగీరథ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తుర్పుగుడెం గ్రామనికి చెందిన గీత కార్మికుడు రాజు ఇటీవల తాడుచెట్టు పైనుండి పాడి గాయలపలై హాస్పిటల్లో చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు అలాగే టంగుటూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ చింత కింది వెంకటేష్ కుటుంబం ఇటీవల రోడ్డు ప్రమాధాంలో కార్ యాక్సిడెంట్ జరిగి గాయాల పాలయ్యారు.విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఇరువురి కుటుంబాల నివాసానికి వెళ్లి బాధితులను పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, ఆలేరు పిఎసిఎస్ చేర్మెన్ మొగులగాని మల్లేష్ గౌడ్, ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు, పత్తి వెంకటేష్, కోరికొప్పుల కిష్టయ్య, కోటగిరి పందరి, రచ్చ రాంనర్సయ్య, మొరిగాడి అశోక్, జుకంటి ఉప్పలయ్య, జుకంటి పెద్ద ఉప్పలయ్య, దయ్యాల సంపత్, అంజన్ కుమార్, సరాబ్ సంతోష్. తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించాలి





**-మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

సంపూర్ణత అభియాన్ లో భాగంగా శుక్రవారం ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ముందుగా జూనియర్ కళాశాల పరిసరాలను, భవనాన్ని పరిశీలించి, కళాశాల ఆవరణ లో గడ్డి , పిచ్చి మొక్కలు ఉండటం గమనించి, కళాశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలని గడ్డి,పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. కళాశాల భవనం మరియు విద్యుదీకరణ పనులు, మంచినీటి సౌకర్యం, తరగతి గదుల ఫ్లోరింగ్, తలుపులు, రంగులు మరియు తదితర అన్ని మౌలికలు సదుపాయాలు కల్పించడానికి కావలసిన ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావుని ఆదేశించారు. కళాశాల ఆవరణలో వాలీబాల్, షటిల్ కోర్టులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మరియు విశాలమైన ఆవరణంలో మునగ,చింత,ఉసిరి,వెలగ మరియు కరివేపాకు చెట్లను నాటాలని సూచించారు.విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణం లో విద్యనభ్యసించడానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కళాశాల ఆవరణలో ఉన్న కోణా కార్పస్ చెట్లను తొలగించాలని ఆదేశించారు. కళాశాలఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఒకేషనల్ తరగతులలో కావలసిన పరికరాలు అమర్చి తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. అనంతరం ములకలపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను పరిశీలించారు కళాశాల విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న ఆహారం మరియు మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. సెకండ్ ఇయర్ ఎం పి హెచ్ ఎస్ తరగతిగదిలో కలెక్టర్ వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ నర్సింగ్ కోర్సు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఉపాధి దొరుకుతుందని, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని లు శ్రద్ధగా విద్యనభ్యసించాలని సూచించారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్స్ లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించిన పి సౌమ్య అనే విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ములకలపల్లి తాసిల్దార్ పుల్లారావు, ఎండిఓ భారతి, ఎంఈఓ శ్రీరామ్ మూర్తి, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సక్కుబాయి మరియు కేజీవీబీ అధికారి అన్నామని తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ల రక్షణ చట్టాలపై అవగాహన

**-జిల్లా ఎస్పీ సుధీర్ నాథ్ కేకన్**

**- అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య**






మహబూబాద్ జిల్లా

అమనగల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మహిళా రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి మరియు మానవ అక్రమ రవాణా గురించి ర్యాగింగ్, ఈవ్ టీచింగ్, ఫోక్సు సైబర్ నేరాలపై చీ టీం ఎస్సై సునంద విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువులపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళా మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు.గ్రామాలలో ఎవరైనా డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన ఎవరైనా విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ సెకండ్ హెచ్ఎం శ్రీ డానియల్, సీనియర్ అధ్యపులు దుర్గయ్య, మరియు వారి యొక్క అధ్యాపక సిబ్బంది,షీ టిం ఏఎస్ఐ ఆనందం రమేష్, ఏ హెచ్ టి యు, డబ్ల్యూపిసి సుప్రజ, భరోసా జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన టీచర్లకు సన్మానం



తరంగాలు /నర్సింహులపేట

నర్సింహులపేటమండల కేంద్రంలోని పెద్ద నాగారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బదిలీపై మరియు పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులకుపాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి సుమన అధ్యక్షతన వీడ్కోలు సమావేశంఏర్పాటు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు సహజమని ఎక్కడున్నా ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రేయస్ కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. వీడ్కోలు సన్మాన గ్రహీతలైన రవి, భాగ్యలక్ష్మి, మల్లయ్య కి ఘనంగా శాలువా పూలమాలలు, బహుమానాలతో సత్కరించారు. పాఠశాలకు నూతనంగా పదోన్నతి పై విచ్చేసిన నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, బడుగు రాజు, బాల వేణు, మహేశ్వరికి స్వాగతం పలుకుతూ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి స్టాఫ్ సెక్రెటరీ భూక్య లచ్చు, ఉపాధ్యాయులు సికిందర్, నగేష్, శ్యామల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్



తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి:

గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 1లక్షా 22వేల 375 రూపాయల విలువ గల 4కిలోల 900గ్రాముల గంజాయి తో పాటు బజాజ్ పల్సర్ వాహనం,మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రమేష్ తెలిపారు. సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పోలీస్ స్టేషన్ పరిధిలో డొంకరాయి పరిసర ప్రాంతాల నుంచి టూ టౌన్ పరిధిలోని రుద్రంపూర్ కి నిషేధిత గంజాయిని ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న రుద్రంపూర్ తండాకు చెందిన బోడ శివ,జూలూరుపాడు మండలం కు చెందిన వనమాల వేణు, మరొక మైనర్ లను రామవరం ఎస్సీబీ నగర్ గోధుమ వాగు బ్రిడ్జి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# ఖమ్మం నగరంలో అక్రమ కట్టడాలు

**- చోద్యం చూస్తున్న కార్పొరేషన్ అధికారులు**

**-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం**

**-మున్సిపల్ టౌనప్లానింగ్ అధికారుల చర్యలు శూన్యం**

**-పలు దఫాలుగా విన్నవించిన స్పందించని అధికారులు**

**-ఫిర్యాదు చేసిన వారిపై నే కేసులు**

**-ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందనే అనుమానాలు**

**-డాక్టర్ కె.వి. కృష్ణారావు**



తరంగాలు ప్రతినిధి/ఖమ్మం:

మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ కట్టడాలపై అనేక దఫాలుగా విన్నవించిన అధికారులు స్పందించక పోవడం , ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భూమిని కబ్జా చేసి , వెంచర్ల రూపంలో నిర్మాణాలు , రోడ్లు .. పైగా ఫిర్యాదు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం గమనిస్తుంటే ఇందులో ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం వివిధ సంఘాల నాయకులతో , బాధితులతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని రోటరీ నగర్ అంతర్భాగ శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 15 లో సర్వే నెంబరు లో 3 ఎకరాల 10 కుంటల స్థలాన్ని 2011లో చేపూరి పద్మ , సంధ్యారాణి లు కొనుగోలు చేశారని చెబుతుండగా మరోవైపు కొందరు ఇది తమ భూమి అని పేర్కొంటూ ఆ భూమిలో బలవంతంగా ప్రవేశించి , మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా , హైకోర్టు జిల్లా కోర్టు లలో తుది తీర్పు పెండింగ్ ఉండగా ఇలా ప్రవేశించి , నిర్మాణాలు చేపట్టడం అమానుషమన్నారు. కమిషనర్ కు దీనిపై గతంలోని ఫిర్యాదు చేసామని, అయినప్పటికీ చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సివిల్ మ్యాటర్ కాస్తా శాంతి భద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు చేపట్టక పోవడం వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందా ఏమిటనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సందేహాన్ని వ్యక్తం చేశారు. అధికారులే విషయాన్ని నిగ్గు తెల్చాలని కోరారు. రాష్ట్రంలోనే ప్రశాంత వాతావరణ కలిగిన జిల్లా కేంద్రం ఖమ్మంలో ఇటువంటి దౌర్జన్యాలు జరగడం అధికారులు చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా ? అనేది అర్థం కావడం లేదన్నారు. ఇప్పుడైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను ఆపు చేయాలని , నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఉపేంద్ర సాహూ , జిల్లా కార్యదర్శి మిర్యాల నాగరాజు , జిల్లా నాయకులు లాజర్ ,తెలంగాణ ఉద్యమకారులు రాచమల్ల ఉమా యాదవ్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , మహాత్మ జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్ , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భానుతు బద్రు నాయక్ , ఎంబీసీ జిల్లా చైర్మన్ బాసాటి హనుమంతరావు , తెలంగాణ ఉద్యమకారులు బాలిన భాస్కర్ రెడ్డి , శ్రీనివాస్ నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , నాయకులు స్పందన , దేవుళ్ళ నాగేశ్వరరావు, తాడోజు వెంకటాచారి , కామన అనంతలక్ష్మి , చౌడం పద్మ , యాలమూడ ధనలక్ష్మి, ఆకారపు కృష్ణవేణి , ముల్లంగి పద్మ ,బాధితులు చేపూరి పద్మ , శ్రావణి ,నైనీషా ,నవజ్యోత్ తదితరులు ఉన్నారు.

## ఓయూలో పోలీసుల ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నా టీజేయూ మండల కమిటీ

**-టీజేయు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి, టిజేయు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయు మండల ఉపాధ్యక్షుడు ఎస్కే అజీజ్, టీజేయు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయు మండల సహాయ కార్యదర్శి బాలగంగాధర్,టీజేయు కోశాధికారి కట్టెకోల రమేష్,టిజేయు మహిళా కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో సత్తా చాటిన పులిగిల్ల విద్యార్థులు



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు ప్రభుత్వ పాఠశాలలో జి సి ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మొత్తం 40 ప్రభుత్వ పాఠశాలల నుంచి పాఠశాలకి ముగ్గురు చొప్పున పాల్గొన్నారు అందులో వలిగొండ మండలంలోని పులిగిల్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పులిగిల్ల పాఠశాల విద్యార్థులు అంజన్ కుమార్,స్పందన, వెన్నెల కు జిల్లా కలెక్టర్ హనుమంతుకే జండగే చేతులమీదుగా ప్రశంసా పత్రం,ట్రోఫీని అందజేయడం జరిగింది.ఇలాంటి మరెన్నో మంచి పథకాలు సాధించి ప్రభుత్వ పాఠశాలల పేరు నిలబెట్టాలని ఆయన అన్నారు. ట్రోఫీని గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు మాధవి ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య సావిత్రి, రూప విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహారెడ్డి



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కి చెందిన నాగరిగారి ప్రీతం నియమితులైన సందర్భంగా వారిని మోత్కుర్ మున్సిపల్ ఛైర్పర్సన్ గుర్రం కవితలక్ష్మి నరసింహ రెడ్డి మరియు పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం

**–టిజెయు మండల అధ్యక్షులు సురారపు నరేష్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ అన్నారు.విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని రాజు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి సూదగాని హరికృష్ణ గౌడ్,టీజేయు మండల ఉపాధ్యక్షులు చిలుకూరి మోహన్, కార్యవర్గ సభ్యులు పొన్నగాని యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు

**–జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

శుక్రవారం ములకలపల్లి మండలం కొత్తూరు గ్రామం లోని సోయం కృష్ణ అనే రైతు వేసిన మునగ నర్సరీను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు,సబ్సిడీ లు అందుతాయని అదేవిధంగా పంట చేనులో ఫారం పాండ్లు ఎనర్జీఎస్ ద్వారా తీయించడం జరుగుతుందని ఈ ఫారం పాండ్లలో రైతు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.అనంతరం తేనెటీగలు పెంపకం తో పాటు సమీకృత వ్యవసాయం చేస్తున్న చంద్రావు రైతు తోటను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా రైతు సమీకృత వ్యవసాయ క్షేత్రంలో భాగంగా పామాయిల్ తోటలో పామాయిల్ తోట తో పాటు జామ పంటను పరిశీలించి దీనితోపాటు మునగ సాగు కూడా చేపట్టాలని సూచించారు. పశు సంరక్షణలో భాగంగా పశువుల పెంపకం తో పాటు వాటి పేడతో స్వయంగా ఎరువులు తయారు చేస్తూ తోటలకు ఎరువుగా ఉపయోగించడం ఆయన తెలుసుకున్నారు.మరియు పామాయిల్ తోటలోనాటు కోళ్ల పెంపకాన్నిపరిశీలించారు. అనంతరం కలెక్టర్ చంద్రావు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటలను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ములకలపల్లి మండలం పాతూరు కి చెందిన ఈదర మురళి అనే రైతు చేపల చెరువుతోపాటు బంతి సాగును పరిశీలించిన కలెక్టర్ రైతులందరూ ఈ విధంగా సమీకృత వ్యవసాయం చేయడం ద్వారా అధిక లాభాలు పొందాలి అని తెలియజేశారు.ప్రతి గ్రామపంచాయతీలో అజోలా పెంపకం చేపట్టి వరి పంట వేసే రైతులందరికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా రైతులకు ఎరువుల వినియోగం తగ్గుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కానుకుంట్ల యాదగిరి



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కి చెందిన నాగరిగారి ప్రీతం నియమితులైన సందర్భంగా వారిని జిల్లా కాంగ్రెసు నాయకులు కానుకుంట్ల యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీనిమర్యాద పూర్వకంగా కలిసిన ఎరుకల వెంకటేష్ గౌడ్




తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని అంబర్ పేట్ లోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడుగు రమేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# బి అర్ ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపి ఎమ్మెల్యేలను ఆదర్శప్రాయంగా తీసుకోవాలి

**–బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**



తరంగాలు /సంగెం

ఉద్యమ సమయంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి రెండు టరుములు అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నీళ్లు నిధులు నియామకాలు ఒక కేసీఆర్ కుటుంబానికి మాత్రమే దక్కాయని అతని కుటుంబం మాత్రమే బంగారం అయిందనీ బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మండిపడ్డారు. అదేవిధంగా ఎన్నికల ముందు 6 గ్యారంటీలు, పాంచ్ న్యాయ్ అని చెప్పి తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కెసిఆర్ అడుగుజాడలలోనే నడుస్తున్నారని విమర్శించారు. 6 గ్యారంటీలు పాంచ్ న్యాయ్ అంటే పక్క పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మీ పార్టీలోకి తీసుకోవడమేనా అని విమర్శించారు. బి అర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తూ మీ బతుకులు చెడ అధికారం లేనిది మీరు బ్రతకలేరా బిజెపి ఎమ్మెల్యేలను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు అధికారంలో ఉన్న, అధికారంలో లేకున్నా అదే పార్టీ ఎమ్మెల్యేలుగా కొనసాగారే తప్ప బి అర్ ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మాదిరిగా పార్టీ మారలేదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గారంటీలను వెంటనే అమలు చేయాలని అమలు చేయని పక్షంలో బిజెపి కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేల, ఎంపీల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పక్క పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను తన పార్టీలోకి తీసుకునే అంత శ్రద్ధ 6 గ్యారంటీలు అమలు చేయడం పై లేదని, తెలంగాణ రాష్ట్రంలో లోకల్ బాడీ సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో మీ పార్టీకి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.

# బదిలీపై వెళ్తున్న బదిలీపై వచ్చిన ఎస్సైలకు సన్మానం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం శుక్రవారం రోజు రాజపేట పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళ్తున్నటువంటి ఎస్సై సుధాకర్ రెడ్డి కి రాజపేటకు బదిలీపై వచ్చినటువంటి ఎస్సై ఉపేందర్ యాదవ్ లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు రాముగళ్ళ శ్రీనివాస్, రాజంపేట టౌన్ అధికార ప్రతినిధి కోయ కనకయ్య, రాజంపేట టౌన్ సహాయ కార్యదర్శి సిరిపంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో ఉరి వేసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన పూర్తి వివరాలప్రకారంవలిగొండమండలంలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన చేగూరి శ్రీనివాస్ (45) ఇతనికి అరుణతో వివాహం జరిగింది.వీరికి ఒక కుమార్తె ఇద్దరు కుమారులు కలరు. కుమార్తె సోనీ వివాహానికి శ్రీనివాస్ 5 లక్షలు అప్పు చేశారు. చేసిన అప్పులు తీర్చలేక బాధతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరతో శ్రీనివాస్ ఉరి వేసుకునిమరణించాడు మరణంపైఎలాంటిఅనుమానం లేదని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునిదర్యాప్తుజరుపుతున్నామని ఎస్సై మహేందర్ లాల్ తెలియజేశారు.

# పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన జంగా రాఘవరెడ్డి

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆయిల్ సీడ్స్ అండ్ గ్రవర్స్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి ఈ సందర్బంగా పదవి బాధ్యతలు చెప్పటిన రాఘవ రెడ్డి కి మంత్రి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్,గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగావ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసినఆయిల్ ఫెడ్రేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ



రెడ్డిహైదరాబాద్ బషీరాబాగ్ లోని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఆఫీస్ లో చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జంగా రాఘవ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కే ఆర్ నాగరాజు ఈ సందర్బంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట సీనియర్ న్యాయవాది గడ్డం విష్ణువర్ధన్, రిటైర్డ్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, అచ్యుత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయాసాగర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన జంగా రాఘవ రెడ్డి ఈ సందర్బంగా సుదర్శన్ రెడ్డి ఆయిల్ ఫామ్ కార్పొరేషన్ అభివృధి కి సంబంధించి పలు సూచనలు చేశారు .

# అందుల సేవ దైవ సేవ

**-డాక్టర్ అనిత రెడ్డి**



తరంగాలు ప్రతినిధి/వరంగల్:

వరంగల్ లోని ల్లుయి ఆదర్శ అంధుల పాఠశాలలో బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ, కాకతీయ విశ్వవిద్యాలయం ఈసి కౌన్సిల్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంధ పిల్లలకు ఆత్మీయ స్పర్శ ను అందించారు. అనంతరం డాక్టర్ అనితా రెడ్డి సరుకులు, స్వీట్లు పంపిణీ చేసారు. అనంతర డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అంధులు చూపులేక పోయినా మనో నేత్రము లతో చూడగలరని, అత్యంత ప్రతిభ వీరికి ఉంటుందని దానిని ప్రోత్సా హించి మేమున్నాం అన్న దైర్యం అందించాలని అన్నారు. అంధులతో చాలా సేపు సమయం గడిపి వారి సాదక బాదకాలు అడిగి తెలుసు కుని అమ్మలా ఆత్మీయ స్పర్శ అందించారు.అంధుల సేవ విశ్వమానవ సేవ అన్నారు. అంధులు అందివచ్చిన అవకాశాలు వినియోగించుకుని అభివృద్ధి లోకి రావాలని, ఎందరో అంధులు ఐఏఎస్ లుగా ,ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు వారిని స్పూర్తి గా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వహకులుడాక్టర్ అనితా రెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీలత, అనిత తదితరులు పాల్గొన్నారు

# ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ కు ఘన సన్మానం



తరంగాలు ప్రతినిధి/వర్దన్నపేట:

రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్ ను వర్దన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఇటీవలరాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించగా రాష్ట్ర ఎస్సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నగారగారి ప్రీతమ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా హైదరాబాద్ లోని ప్రీతమ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి,బీసీ విభాగం జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్,గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, కాంగ్రెస్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు తీగల సునీత, ఎస్సి విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9లోగా కాళోజీ కళా క్షేత్రం పనులు పూర్తిచేయాలి

**-సెప్టెంబర్ 9న ప్రారంబించేందుకు చర్యలు**

**-కళా క్షేత్రం నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టిన కుడా ఛైర్మన్**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు పేరుతో హనుమకొండలో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనులను శుక్రవారం రోజు కుడా వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ సెప్టెంబర్ 9లోగా కాళోజీ కళా క్షేత్రం పనులు పూర్తిచేయాలి సెప్టెంబర్ 9న



ప్రారంబించేందుకు చర్యలు కళా క్షేత్రం నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టిన కుడా ఛైర్మన్గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో శంకుస్థాపన చేసి తొమ్మిదేండ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళా క్షేత్రం నిర్మాణ పనుల పై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళా క్షేత్రాన్ని ప్రారంబించాలని ప్రత్యేక దృష్టి పెట్టామని, జీ ప్లస్ ఫోర్ మాడల్ లో నిర్మిస్తున్న క్షేత్రంలో ఒక్కో అంతస్తులో ఒక్కో ప్రత్యేకత ఉండేలా జరుగుతున్న సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం, ఇంటీరియర్, మెకానికల్, ఎలక్ట్రికల్, ల్యాండ్ స్కేపింగ్, పాత్ వే, పార్కింగ్ పనులను, గ్రౌండ్ ఫ్లోర్ లోని ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్ రూమ్స్, గ్రీన్ రూం, మొదటి అంతస్తులో ఆర్టియం, ఫ్రీ ఫంక్షన్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్, మూడు,నాలుగు అంతస్తుల్లో ఫ్రీ ఫంక్షన్ హాల్స్, లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్ వాక్ లాబీ నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

# విద్యార్థుల్లో క్రీడా స్పూర్తి నింపాలి

**-ప్రధానోపాధ్యాయులు విజయ**

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా స్పూర్తిని నింపాలని ఇల్లంద ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ పిలుపునిచ్చారు.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కృష్ణ (సాంఘిక శాస్త్రం) సుజాత (బయో సైన్స్) ఇరువురు ఉపాధ్యాయులు సుమారు పదివేల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు



చదువుతోపాటు క్రీడా స్పూర్తితో మానసికంగా శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉంటారని, పిల్లల్లో దాగి ఉన్న క్రీడా స్పూర్తిని వెలిగి తీసే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి భవాని, పాఠశాల ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జంగా రాఘవ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



తరంగాలు ప్రతినిధి/వరంగల్:

హైదరాబాద్ బషీరాబాగ్ లోని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జంగా రాఘవ రెడ్డి ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కే ఆర్ నాగరాజు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట సీనియర్ న్యాయవాది గడ్డం విష్ణువర్ధన్, రిటైర్డ్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**




తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నగరిగారి ప్రీతమ్ కు ఐటీ, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, రాష్ట ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు పులి అనిల్ కుమార్, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

# బిల్లా సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు




తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:

బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండల బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి బిల్లా సుధీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, పార్టీ యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి,ఉబ్బని సింహాద్రి, చిల్వేర్ సాయి గౌడ్, దాసరి శ్రీను, ఎండీ మన్నాను, ఐత రవి, కిషోర్, నరేష్, సలీం, బషీర్, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా బాద్యతలు చేపట్టిన జంగా రాఘవరెడ్డి



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా జంగా రాఘవరెడ్డి నూతనంగా బాద్యతలు చేపట్టిన సందర్భంగా కార్పోరేషన్ చైర్మన్ ఛాంబర్లో ఎండీ,జనరల్ మేనేజర్, ఇతర స్టాఫ్ చైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా వున్న కార్పోరేషన్ సిబ్బందితో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జంగా రాఘవరెడ్డి రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఎలా నడుస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అనంతరం మాట్లాడుతూ రైతుకు మేలు చేసి అండగా వుండేదే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రాష్ట్రంలో రైతుల అధిక లాభాలు వచ్చి వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ఆయిల్ ఫాం ను ప్రోత్సహించేందుకు అధిక ప్రాధన్యత ఇస్తుందని అన్నారు.

# వర్తక వ్యాపారం పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ కు చెందిన ఇమ్మడి మధుకర్ అనే వర్తక వ్యాపారి, సుమారు 12 సం,లు గా బాలాజీ నగర్ లో శ్రీ కనకమహాలక్ష్మి ట్రేడర్ పేరుతో అడ్తిదారులనుండి మొక్కజొన్నలు,నూకలు కొనుగోలు చేసి, కమిషన్ కింద అమ్ముకునే వాడు, ఇదేక్రమంలో అడ్తిదారుల ను నమ్మించి వారి వద్ద నుండి వ్యాపారం పేరుతో సుమారుగా 3 కోట్ల రూపాయలు మోసం చేసి, రైతుల దగ్గర నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకుండా పరారీలో ఉన్నడని, ఈ నేపథ్యంలో భాదితుడైన జూలూరి కృష్ణమూర్తి అనే వ్యాపారి ఏనుమామూల పోలీస్ స్టేషన్లో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం శుక్రవారం రోజున అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏనుమామూల ఇన్స్పెక్టర్, పులి రమేష్ తెలిపినారు.ఈ కేసు ఛేదించడం లో ఎస్ఐ లు శ్రీకాంత్, నరసింహారావు సిబ్బంది చురుకు పాత్ర వహించారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద**






**కుత్బుల్లాపూర్ తరంగాలు**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశం హాల్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్లలో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిసిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కమిషనర్ రామకృష్ణారావు, ఎమ్మార్వో ఫూల్ సింగ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూడా చైర్మన్ ఇనుగాలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏబీస్ డిబిఎఫ్ నాయకులు



**హనుమకొండ తరంగాలు**

కూడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకటరామిరెడ్డిని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మహేందర్ డిబీఫ్ ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ లు శుక్రవారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇనుగాలను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. భవిష్యత్తులో మరెన్నో పదవులను అధిరోహించి ప్రజాసేవకు మరింత పునరంకితం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూడా చైర్మన్ పదవి రావడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదీనా రైతు చికెన్ బజార్ ప్రారంభించిన





**-జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మదీన రైతు చికెన్ బజార్ ను జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఇలాంటి ప్రత్యామ్నాయ వ్యాపారాల వల్ల కొద్ది మంది కి ఉపాధి కూడా కలుగుతుందని,ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా ప్రోత్సాహం కల్పించేలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు మహమ్మద్ చోటే,జిల్లా నాయకులు పొశాల వెంకన్న గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మడ్డి రాజ్ కుమార్, మండల నాయకులు గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి,కార్యదర్శి రామారావు ,గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు జీవనం కల్పించండి.



**బుర్గంపాడు తరంగాలు**

ఉపాధి లేక జీవనం గడవడమే కష్టం గా ఉండే చిరు వ్యాపారుల పరిస్థితి రోజు రోజుకు ఆదాయనియంగా మారుతుంది.రహదారుల ప్రక్కన సంతల్లో చిరు వ్యాపారులు వ్యాపారం చేయాలి అంటే ఆంక్షలు. మండల పరిధిలోని బూర్గంపాడు వారపు సంత గతం లో బుదవారం గురువారం శుక్రవారం జరిగేది.అయితే కొంత కాలం తరువాత గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం వారపు సంత గురువారం శుక్రవారానికి మాత్రమే పరిమితి చేస్తు ఆంక్షలు పెట్టడం తో చిరు వ్యాపారుల పరిస్థితి దయనీయంగా ఉంది అని చిరు వ్యాపారులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి సా రించి ముడు రోజులు సంత కొనసాగించాలి అని కోరుతున్నారు.

# అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ తరంగాలు**

రాజాపూర్ మండలంలో కొర్రతండా గ్రామపంచాయతీకి చెందిన కొర్ర రాములు (48) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కొర్ర హాథిరామ్ నాయక్, చిరంజీవి, పుల్యా, శంకర్, పాండు నాయక్, రెడ్యా నాయక్, రవి, డోప్ప శ్రీను, శ్రీను, లచ్చిరాం, లింగ్యా నాయక్, దాస్రు నాయక్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి తరంగాలు**

హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ జఫ్ఫార్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన 1,50,000 /- ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి మంజూరి పత్రాని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి అని సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి - వివరాలు 1.హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కి చెందిన శ్రీ మహమ్మద్ అబ్దుల్ జఫ్ఫార్ గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన 1,50,000 /- ఒక లక్ష యాభై వేల రూపాయలుగా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి,దితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యతను పెంపొందించుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు

**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్ తరంగాలు**

బహదూర్ పల్లి లోని కె.ఎం. పాండు గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించిన అప్రెంటిస్ మేళాకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అప్రెంటిస్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ నేటి పోటీ సమాజంలో వృత్తి విద్యా కోర్సులకు ఎంతో ఆదరణ ఉందన్నారు. విద్యార్థులు చదువులో ఇతరులతో పోటీపడుతూ నైపుణ్యతను పెంపొందించుకున్నప్పుడే బంగారు భవిష్యత్తు లభిస్తుందన్నారు. కుత్బుల్లాపూర్ లో ఇప్పటికే జూనియర్ కళాశాల, ఒకేషనల్ కళాశాలను ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలాన్ని పరిశీలించామన్నారు. అతి త్వరలోనే డిగ్రీ కళాశాల పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి జయప్రద భాయి, సివ్ జ్యోత్స్న రాణి, ప్రిన్సిపల్స్ మైమూన్, తిరుపతయ్య, స్కిల్ డెవలప్మెంట్ రీజినల్ డైరెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై కత్తితో దాడి





-రక్తస్రావంలో బాధితుడు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలింపు
-మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు
-వర్ధన్నపేట భారతీయ సినిమా (ఎస్ వి ఎస్ సినిమాస్)థియేటర్ వద్ద ఘటన
-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసిపి అంబటి నరసయ్య

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
యువకుడిపై కత్తితో దాడికి పాల్పడ్డ సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీయ సినిమా థియేటర్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది.ఈ ఘటనలో గాయపడ్డ యువకుడికి తీవ్ర రక్తస్రావమైంది. దీంతో స్థానిక ప్రభుత్వాస్పత్రికి యువకుడిని తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం యువకుడిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.గాయపడిన యువకుడిని తొర్రూరు మండలం అమ్మపురం గ్రామానికి చెందిన కళ్లెం విజయ్ గా పోలీసులు గుర్తించారు.ఈ ఘటనలో మరో యువకుడికి కూడా స్వల్ప గాయాలయ్యాయి.
వివరాల్లోకి వెళితే వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన యువకునితో కలిసి తొర్రూరు మండలం అమ్మపురం గ్రామానికి చెందిన విజయ్ వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీయ థియేటర్ లో ఈవినింగ్ షో సినిమా చూడడానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఇల్లంద గ్రామానికి చెందిన వ్యక్తి వీరిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు.ఈ ఘటనలో విజయ్ కి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బాధితుడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య , సిఐ సూర్య ప్రకాష్, ఎస్సైలు



ప్రవీణ్ కుమార్, రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి ,వివరాలు తెలుసుకున్నారు. దాడికి పాల్పడ్డ నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రేమ వ్యవహారమే కారణమని తెలుస్తోంది.అయితే ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పి విలీనం

-ఆ పార్టీలో ఇక మిగిలేది నలుగురు మాత్రమే
-కార్పోరేట్ కంపెనీలా మారిన బిఆర్ఎస్
-కెసిఆర్‌ను కలిసేందుకు కూడా కష్టాలు పడాల్సిందే
-అహంకారం..నిరంకుశం ఉన్నచోట ఎవరూ ఉండరు
-ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు

**తరంగాలు-హైదరాబాద్,**




త్వరలో బీఆర్ఎస్ఎల్పీ.. కాంగ్రెస్‌లోవిలీనం కాబోతోందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అహంకారపూరిత, నిరంకుశ విధానాలతో నడిచే బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదని, అందులో ఉన్న వారెవరూ అక్కడే ఉండాలనుకోవడం లేదని అన్నారు. అందుకే స్వేచ్ఛ కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. శుక్రవారం నాడు ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హిమాయత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీలో మిగిలేది నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బి÷ఖఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కేటీఆర్ కార్పొరేట్ కంపెనీ లాగా నడిపారని విమర్శించారు. కేసీఆర్‌ను కలవాలంటే ఎమ్మెల్యేలకు అపాయిట్మెంట్ కూడా దొరికేది కాదన్నారు. ఒకవేల దొరికినా, గంటల తరబడి వెయిట్ చేయించేవారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని.. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌పై నమ్మకం లేకనే ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారన్నారు. విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్‌లో చేరుతున్నారని వెల్లడించారు.కాంగ్రెస్‌లో అందరికి విలువ ఉంటుందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేలకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఉండేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చేద్దాం అంటే అసలు ఫండే లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. దోచుకున్న వారి వివరాలు త్వరలో బయట పెడతానన్నారు. 10 ఏళ్లలో కేటీఆర్ బినామీలు వేల కోట్లు దండుకున్నారని... త్వరలో సాక్షాలతో బయటపెడుతానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలను కాపాడుకోడానికి ఆరు నెలల్లో అధికారంలోకి వస్తామని మేకపోతు గంభీరం చూపిస్తున్నారన్నారు. సొంత కుటుంబ సభ్యురాలు కవిత జైల్లో ఉంటే ఆమెను బయటకు తీసుకురాకుండా రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే దానం నాగేందర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## మొక్కలు నాటి సంరక్షించండి

-ఇది అందరి బాధ్యతగా గుర్తించండి
-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తరంగాలు హనుమకొండ,**
సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ వైద్య కళాశాలలో ట్రైబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య , కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాం కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేందర్, విశ్రాంత డిఎఫ్ఓ పురుషోత్తం , డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ లతో పాటు వైద్య విద్యార్థులతో కలిసి కేయంసి ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని వైద్య విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనగడ కోసం కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని కోరారు. ఒక యజ్ఞం లా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపు నిచ్చారు. చెట్లను పెంచడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి ప్రజా



చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని వైద్య విద్యార్థులకు సూచించారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలా ధారమనే విషయాన్ని గుర్తించి ప్రతి పౌరుడు మొక్కలను నాటాలని సూచించారు. కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సవాల్‌గా స్వీకరించి వన మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెయంసి జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెడికల్ స్టూడెంట్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి అశ్విని నవదీప్, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.


## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

-ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధింపులు
-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**తరంగాలు-వరంగల్,**
రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో హత్యలు, నేరాలు పెరిగిపోయాయని విమర్శించారు. హామీలపై నిలదీస్తే అధికార పార్టీ నేతలు పోలీసులతో వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నర్సంపేటలో మీడియాతో మాట్లాడారు. గిరిజన కుటుంబంపై దాడి ఘటనతో పరిస్థితి ఎలా



ఉందో అర్ధమవుతున్నదని చెప్పారు. ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైనా ఆ పార్టీ స్థానిక ఎమ్మెల్యేలు ఉమ్మడి వరంగల్ జిల్లాకు పైసా నిధులు తేలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల అడుగులకు మడుగులొత్తే అధికారులకు పోస్టింగులు ఇస్తున్నారని ఆరోపించారు. విచ్చలవిడిగా పోలీస్ అధికారుల బదిలీలు జరుగుతున్నాయని చెప్పారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ నేతలకు కమీషన్లు, పంపకాల మీద ఉన్న దృష్టి పాలనపై లేదని విమర్శించారు. గ్రామాల్లో ఆ పార్టీ నేతల వేధింపులు పెరిగాయన్నారు. ఏ పోలీస్ స్టేషన్ చూసినా రోజూ వందలమంది కనిపిస్తున్నారని చెప్పారు. పోలీసు పోస్టులను కాంగ్రెస్ నేతలు బేరాలకు పెట్టారని ఆరోపించారు. ఏ కార్యకర్తకు కష్టమొచ్చినా ఉమ్మడి జిల్లా నేతలంతా వస్తారని చెప్పారు. ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీస్తామన్నారు.



## స్టన్నింగ్ లుక్‌తో అశ్విన్ బాబు శివం భజే రిలీజ్ అప్‌డేట్

హిడింబ సినిమాతో మంచి హిట్టందుకున్నా టాలీవుడ్ నటుడు అశ్విన్ బాబు ( Ashwin Babu ). ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం శివం భజే ( Shivam Bhaje ). అప్సర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అర్బాజ్ ఖాన్ కీ రోల్ పోషిస్తున్నాడు. దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తున్నది. తాజాగా ఈ మూవీ నుంచి సరికొత్త లుక్ రిలీజ్ చేసి సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నారు. ,భయానకంగా ఉన్న కన్ను లుక్ కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో ఇండియా మ్యాప్‌ను చూడొచ్చు. ఈ చిత్రం విడుదల తేదీని ఇవాళ సాయంత్రం 5:05 గంటలకు ప్రకటించనున్నట్టు తెలియజేశారు. న్యూ ఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కామెడీ, డ్రామా, థ్రిల్లర్ అంశాలతో సాగే ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తయినట్టేనని ఇన్ సైడ్ టాక్. ఈ మూవీలో హైపర్ ఆది, సాయిధీన, తులసి, దేవిప్రసాద్, అయ్యప్ప శర్మ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి దాశరథి శివేంద్ర కెమెరామెన్ కాగా.. వికాస్ బడిస సంగీతం అందిస్తున్నారు.



## బిగ్ బాస్ సీజన్ 8లోకి వర్షిణి

### -బుల్లితెర బ్యూటీకి క్రేజీ ఛాన్స్..

సోషల్ మీడియాలో బిగ్ బాస్ రియాల్టీ షో సందడి మొదలైంది. కొన్నిరోజులుగా తెలుగు బిగ్?బాస్ సీజన్ 8 గురించి అనేక రూమర్స్ నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. సెప్టెంబర్ మొదటివారంలోనే ఈ షో స్టార్ట్ కావాల్సి ఉండగా.. ఈసారి కాస్త ముందుగానే అంటే ఆగస్టులోనే ఈ షోను ప్రారంభించనున్నట్లు ప్రచారం జరుగుతుంది. అంతేకాదు.. ఇప్పటికే కంటెస్టెంట్స్ కూడా ఫిక్స్ అయ్యారని.. ఇంకా పలువురు సెలబ్రెటీలతో మేకర్స్ సంప్రదింపులు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఈసారి బిగ్ బాస్ సీజన్ 8లో సీరియల్ యాక్టర్స్ హవా ఎక్కువగా ఉండనుందని.. అలాగే పలువురు యాంకర్స్, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయేన్సర్స్ కూడా ఉండనున్నారని టాక్ నడుస్తుంది. ఇప్పటికే పలువురి పేర్లు నెట్టింట వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. కుమారీ ఆంటీ, అమృత ప్రణయ్, బర్రెలక్క, యూట్యూబర్ నిఖిల్ పేర్లు వినిపిస్తున్నాయి. తాజాగా మరో సెలబ్రెటీ పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతుంది. బుల్లితెరపై తనదైన యాంకరింగ్ ద్వారా ఫేమస్ అయిన వర్షిణి కూడా ఈసారి బిగ్?బాస్ సీజన్ 8లోకి ఎంటర్ కానుందట. ఇక ఈ అమ్మడు హౌస్ లోకి అడుగుపెడితే రచ్చ మాములుగా ఉండదు. ఇప్పటికే పలు షోలలో తన కామెడీ, తెలుగు డైలాగ్ తో అలరించింది. వచ్చి రానీ తెలుగులో మాట్లాడుతూ అల్లరి చేసింది. ఇప్పటికే ఢీ డాన్స్ షోలో హోస్టింగ్ చేసింది. కేవలం బుల్లితెరపై యాంకర్ గానే కాకుండా పలు సినిమాల్లోనూ కీలకపాత్రలు పోషించింది. అయితే యాంకర్ వర్షిణికి సోషల్ మీడియాలో చాలా క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ బ్యూటీ ఏ పోస్ట్ చేసినా ఏదోక కారణంపై ట్రోల్ చేస్తుంటారు. గతంలో ఐపీఎల్ క్రికెట్ సమయంలో యాంకర్ వర్షిణి పేరు నెట్టింట మారుమోగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఈసారి బిగ్ బాస్ హౌస్ లోకి ఓ క్రికెటర్ కూడా రాబోతున్నాడట. ఇప్పటికే నిర్వాహకులు అతడితో సంప్రదింపులు కూడా చేస్తున్నారని తెలుస్తోంది. అతడు మరెవరో కాదు.. ఇటీవలే క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన అంబటి రాయుడు. మొదట్లో వైసీపీలో చేరిన అంబటి రాయుడు.. ఆ తర్వాత జనసేనలో చేరాడు.

## ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్న త్రిష.‘ బృందా’ రిలీజ్ డేట్ ఫిక్స్

తమిళ స్టార్ హీరోయిన్ త్రిష ఓటీటీలోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తొలి వెబ్‌సిరీస్ ‘బృందా’ ( Brinda ). సూర్య వంగల ఈ వెబ్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో నేరుగా విడుదల కానున్న ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సిరీస్‌ను ఆగస్టు 2 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు సోని లివ్ వెల్లడించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇక తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, మరాఠీ, బెంగాలీ భాషల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది.క్రైమ్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో సాగే కథతో రూపొందిన ఈ సిరీస్‌లో ఇంద్రజిత్ సుకుమారన్, ఆమని, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సిరీస్‌తో పాటు చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలో, కమల్ హాసన్ ‘థగ్ లైఫ్’, అజిత్ ‘విదా ముయార్చి’, మోహన్‌లాల్ ‘రామ్’ తదితర చిత్రాల్లో నటిస్తుంది త్రిష.





## గౌతమ్ మీనన్ మెగాస్టార్ సినిమాలో హీరోయిన్‌గా సమంత.?

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి – ‘ఏం మాయ చేసావే’, ‘సూర్య సన్ ఆఫ్ కృష్ణన్’ చిత్రాల ఫేమ్ తమిళ స్టార్ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ కాంబోలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ప్రోడక్షన్.06 గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఓపెనింగ్ గత బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభంకాగా.. మమ్ముట్టి సోంత నిర్మాణంలో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుందిఅయితే ఈ సినిమాలో కథానాయికగా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సమంతను మేకర్స్ కలిసినట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రయూనిట్ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక గౌతమ్ మీనన్ దర్శకత్వంలో సమంత ఇంతకుముందు ‘ఏం మాయ చేసావే’, ‘ఏటో వెళ్ళిపోయింది మనసు’ సినిమాల్లో నటించింది. సమంత ఈ మూవీ కూడా ఒకే చెప్పితే హ్యాట్రిక్ కాంబో అవుతుంది. కాగా.. ఈ సినిమాపై మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మెగాస్టార్ మమ్ముట్టి ఈ ఏడాది ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. గత ఏడాది కాథల్ ది కోర్ అంటూ బ్లాక్ బస్టర్ అందుకున్న మెగాస్టార్ ఈ ఏడాది భ్రమయుగం, టర్బో సినిమాలతో మంచి విజయాలను ఖాతాలో వేసుకున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**